# కళ్యాణోత్సవం

ఆర్.ఎస్. సుదర్శనం


సువర్చల పూజ గదిలోకి వెళ్ళి రెండు గంటలు దాటుతోంది. స ర్యారావు ఆదుర్దాగా ఎదురు చూస్తున్నాడు. కిటికీలోనుంచీ చూస్తే, తుడిచినకారునే మళ్ళీ మళ్ళీ తుడుస్తూ డ్రైవరు అరగంటనుంచీ నకోసం వేచి వుండటం సూర్యారావుకి కంప ం కలిగిస్తోంది. పనివాళ్ళు పనిలేకుండా అల ఎదురుచూస్తూ వుండటం గాని, తనను చూ వచ్చిన వాళ్ళు కాస్సేపు మాటల్లేకుండా నిశ బ్దంగా ఎదుట కూర్చోవటంగాని సూర్యారా సహించలేడు. పనివాళ్ళకు ఏదైనా పురమాం ంచడం, నిశ్శబ్దాన్ని భంగంచేస్తూ తనే ఏదో సంగతి ప్రస్తావించడం చేస్తుంటాడు అ వంటి సన్నివేశాల్లో. సువర్చల పూజగది నుంచీ వస్తే గాని, వచ్చి "శుభం, వెళ్ళిర మ్మ"ని అంటే గాని సూర్యారావు వెళ్ళలేడు. మ్ పదకొండున్నర దాటుతోంది. తలపెట్టి కార్యం సఫలమౌతుందో లేదో, అంతా దై వాధీనం. దైవ సంకల్ప మెలా వుందో సు ర్చలే చెప్పాలి, ఆడిటరుతో పదకొండున్నరకి ద్వారకా' దగ్గర కలుసుకుంటానన్నాడు. ఆవేళ మించిపోయినా కార్యసాఫల్యం కష్టమే కావచ ....

పదకొండూ యాభై కి పు జగది తలుపులు తెరుచుకున్నాయి. సోఫాలో ంచీ చివాలున లేచి ఎదురు వెళ్లాడు సూ ్యరావు. పైట కొంగుతో నుదుటిమీదా మెడ మీదా చెమటలు తుడుచుకుంటూ బాగా అ పోయినట్లున్న సువర్చల మెల్లిగా కళ్ళెత్తి త్రవైపు చూచి చిరునవ్వు నవ్వింది. సోఫాలో కూర్చుని స్వేద దేరుతూ "స్వామి ఒకపట్టా అభయమివ్వ లేదు సుమండీ! ఆరు నెలల్లో కొండకువచ్చి కళ్యాణోత్సవం చేస్తానంటే కరుణించారు. ఇక మీరు వెళ్ళవచ్చు. అంత ఆయన దయ" అన్నది. "టైము మించిపోత వుంది: ఇప్ప టికే అరగంట ఆలస్యం. వ్వు ఓవల్టిన్ ఏదైనా తీసుకో. రెస్ట్ ీసుకో. వస్తా" అంటూ సూర్యారావు జిప్- గ్‌తో కారెక్కి వెళ్లిపోయాడు.

సువర్చలకు పనివాళ్లమీ నమ్మకం తక్కువ. ముఖ్యంగా వంట మనుష్యులమీద. అందుకే వంట తనే చేస్తుం వెళ్లి ఓవల్టిన్ కలుపుకుని తాగింది. తన ఆర గ్యానికి సంబంధించిన విషయాల్లో ఆమె భర్త సూచనలు తు.చ. తప్పకుండా పాటిస్తు ది. భర్త, వ్యవహార విషయాల్లో ఆమె సలహ తీసుకోకుండా ఏపనీ చెయ్యడు. ఇటువంటి అనుకూల దాంపత్యం ఆమె అత్తమామలకు నచ్చలేదు. సువర్చల తనెప్పుడో ఆ విషయం కనిపెట్టింది. మావగారు ఆస్తిని పంపకాలు పెట్టమంటే పెట్టేలా లేడు. పైగా పొలంమీదా, రైసు మిల్లుమీదా వస్తున్న డబ్బు, రహస్యంగా వుంచిన రెండో ఖాతానుంచీ, పెద్ద ఎత్తున కూతుళ్లకు మదుపు పెట్టుతున్న విషయమూ తెలిసి వచ్చింది. సువర్చలా సూర్యారావులు కూడబలుక్కున్నారు. సూర్యారావు మెట లర్జీలో పట్టా పుచ్చుకున్నాడు. కొన్నాళ్లు కలకత్తాలో పనిచేశాడు. మానివేసి ఏడాది యింటి దగ్గరున్నాడు. పరిశ్రమ పెట్టడానికి పథకాలు ఎన్నో ఆలోచించాడు. కాని సూర్యారావుకి ఏ పనికీ ధైర్యం చాలదు. ఇదివరలో తండ్రి ప్రోత్సాహ మిచ్చేవాడు. కాని సూర్యారావు స్వయంగా పరిశ్రమ పెట్టడానికి కావలసిన పెట్టుబడి యివ్వడానికి ఆయన నిరాకరించాడు. సూర్యారావును మళ్లీ వుద్యోగం చూచుకొమ్మన్నాడు. లేదా యింటి పట్టున వుండి రైస్‌మిల్లు చూడమన్నాడు. సువర్చల భర్తని ప్రోత్సహించింది. తనపేర వున్న నలభై వేలూ తీసుకొని ప్రారంభించమన్నది. భార్యాభర్తలు హైదరాబాద్ చేరుకున్నారు. ఫాక్టరీ పెట్టారు. అక్కడినుంచీ సూర్యారావు తండ్రిని ఒత్తిడిచేశాడు తనవాటా డబ్బు రెండో ఖాతాలోది యిమ్మనీ, యివ్వకపోతే ఆ లెక్కల రహస్యాలు ఇన్‌కమ్‌టాక్స్ వాళ్ళకు తెలియజేసి, రైస్‌మిల్ జప్తుచేయించి, పొలం వగైరా పంపకాలకు దావా వడేస్తాననీ బెదిరించాడు. కోడల్ని శాపనార్థాలు పెడుతూనే అరప్రై వేలదాకా కొడుక్కి యిచ్చి రాజీ చేసుకున్నాడాయన....

సువర్చలకు చిన్నతనం నుంచీ భగవంతుని మీద అచంచలమైన విశ్వాసము. ఇష్ట దైవమైన వేంకటేశ్వరస్వామి తను పిలిస్తే పలుకుతాడనీ, ఆయన తనకు ప్రత్యక్షదైవమనీ ఆమెకు నిర్ధారణ మొదట్లో హేళనచేసినా, పట్టించుకోకపోయినా, పెళ్లైన పధ్నాలు గేళ్ళలోనూ చాలా పర్యాయాలు సూర్యారావు ఆమె సలహా పాటించి, ఆమె చెప్పిన దారిలో నడిచీ, తన సమస్యలని పరిష్కరించుకోక తప్పలేదు. రానురాను భార్య ఆత్మశక్తిలో, ఆమెచేసే పూజల్లో విశ్వాసం కుదిరింది అతనికి. కాని దీర్ఘకాలం పూజలో కూర్చోవడమూ, తరచు ఉపవాసాలుండడమూ, ఆమె ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తున్నాయని అతని బెంగ. ఆమెకు మందులూ, టానిక్కులూ తెచ్చియివ్వడం కంటికి రెప్పలా చూచుకోవడం అతనివంతు. సువర్చలకు సాంసారిక జీవితపు ఆనందమంతా యిందులోనే యిమిడి వుంది. పన్రెండేళ్లనాడు కలిగిన కొడుకు- వేంకటేశ్వర్రావు - తప్ప, ఆమెకు మళ్ళీ సంతానం లేదు. సువర్చల ఏడుకొండలవాణ్ణి ఎన్నో వరాలు అడిగి పొందుతూ వుంటుంది. కాని మళ్ళీ సంతానంకోసం ఆమె అడగనూ లేదు, ఆయన ఇవ్వనూలేదు!

కొడుకు ఊటీలో చదువుతూవుండటం వల్ల, ఒక్కొక్కసారి సువర్చలకు ఒంటరితనం తోస్తూ వుంటుంది. కాని సెలవులకు వాడు యింటికి వచ్చినప్పుడు, వాడితో వేగడమూ కష్టంగానే వుంటుంది. అందుకే వాణ్ని మళ్ళీ స్కూలుకి పంపించెయ్యడానికే ఎదురుచూస్తూ వుంటుందామె. కొడుకు ఆమె మాట సుతరామూ వినడు. పైగా ఆమె




చెప్పే ప్రతి మాటనీ, హేళన చేస్తూ వుంటాడు. ఆమె పూజల్ని మనసిక దౌర్బల్యంక్రిందా, మూఢవిశ్వాసం క్రిందా జమకట్టి తండ్రితో ఏవేవో చెబుతూవుంటాడు. వాణ్ని ఇంగ్లీషుమీడియం స్కూల్లో వెయ్యడం, చిన్నతనం నుంచీ హాస్టల్లో దూరంగా వుంచడం తను చేసిన పొరపాటని అనుకుంటూ వుంటుంది సువర్చల. కాని అప్పట్లో అత్తమామల అజమాయిషీని తప్పించడానికీ, భాగ్యవంతులందరి పిల్లల్లాగే తన పిల్లవాడూ మంచి స్కూల్లో చదువుకోవాలనే ఆకాంక్ష తోటీ, కొడుకుని బోర్డింగులో చేర్చింది. ఇప్పుడు వాణ్ని భరించడమే కష్టమౌతోంది.

ఓవల్టీన్ తాగేక సువర్చల పెరట్లోకి వెళ్ళింది. ప్రొద్దుతిరుగుడు పువ్వులు రెండు పూచి కళకళలాడుతున్నాయి. పనికుర్రవాడు పాదులు త్రవ్వి సరిచేస్తూ వున్నాడు. 'పాదులకి నీళ్ళింత ఆలస్యంగానా పెట్టడం?" అన్నది సువర్చల. "బజారుకెళ్ళొచ్చిన, ఆమీట పరుపులు సర్దిన...." వాడు చెప్పుకు పోతున్నాడు కాని సువర్చల వినలేదు. ఆమె మల్లెపందిరి దాటి ప్రహరీగోడదాక ఆగావెళ్ళి తిరిగొచ్చింది...."ఈ పూట వంటలేదు. నీకు అర్థరూపాయిస్తాను. హోటల్‌కి వెళ్ళు. పని పూర్తికాగానే వచ్చి తీసుకెళ్ళు" అని చెప్పలికి వెళ్ళింది.

పని కుర్రవాడు వెళ్ళిపోయాక పెరటి తలుపు గడియ పెట్టి పక్కమీద వాలింది సువర్చల. ఆమెకు చిన్ననాటి జీవితం జ్ఞాపకం వచ్చింది. అన్నయ్యకూ తనకూ పోటీ. ఒక విధంగా చూస్తే ఆ పోటీ మూలాన్నే తనకు వేంకటేశ్వర స్వామిమీద భక్తి బలపడుతూ వచ్చింది. అన్నయ్యతో పేచీ వచ్చినా, అన్నయ్యపట్ల తల్లిదండ్రులు పక్షపాతం చూపినా, సువర్చల కళ్ళు మూసుకుని దేవుణ్ణి జపిస్తూ కూర్చునేది. ఎంతసేపైనా అలా కూర్చోవడం, తిండి మానెయ్యడం, మొదట్లో కేవలం అలుకగానూ, మొండితనంగానూ భావించేవాళ్ళు తల్లిదండ్రులు. కాని తనెప్పుడూ ఏడవటంగాని, వాళ్ళని 'అది కావాలి యిది కావాలి' అని అర్థించటంగాని, చెయ్యలేదు. తన మౌనం, తపస్సూ, ఆత్మశక్తీ చూచి వాళ్ళే రానురాను తన అవసరాలు కనుక్కోవడం, అన్నయ్యతో సమానంగా గౌరవించడం ప్రారంభించారు. అన్నయ్య చదువులో ఫస్ట్ వచ్చేవాడు. చదువు కోసం అంతగా మనశ్శక్తి ధారపోయడం పొరపాటనీ, అదే తపస్సుకి ధారపోస్తే భగవత్సాక్షాత్కారం జరుగుతుందనీ ఏమైనా సాధించవచ్చుననీ ఆమె నమ్మిక. అన్నయ్య పి.యు.సి. పాసై మెడికల్ కాలేజీలో చేరిన సంవత్సరం తను ఎసెసెల్సీ పరీక్ష తప్పింది. మళ్లీ పరీక్షకు వెళ్ళలేదు: వెళ్ళమని అన్నయ్యా, తల్లిదండ్రులూ చెప్పారు. అప్పుడే మొదటిసారిగా వేంకటేశ్వరస్వామిని 'వెళ్ళడమా, మానడమా' అని ప్రశ్నించడమూ, వెళ్లనక్కరలేదనే సమాధానం—పువ్వుద్వారా—ఆయనయివ్వడమూ జరిగింది.

ఆ నాడు ప్రారంభమైన ప్రత్యక్ష సంబంధం స్వామితో ఈ నాటివరకూ సువర్చలకు ఎన్నో విషయాల్లో నిర్ణయాలు చూపించి, విజయం చేకూర్చుతూ వస్తూనే వున్నది. భర్తను తనకు తోడునీడగా, తన మాట జవదాటనివానిగా చేసిందీ స్వామి ప్రభావమే: అత్తమామల కుట్రనుంచీ బయటపడి హైదరాబాద్ చేరి ఫ్యాక్టరీ పెట్టుకోడమూ, ఇలా ఆర్జించడమూ, అంతా ఆయన చలవే: ప్రస్తుతం భర్త ఎదుర్కొంటున్న ఇన్‌కమ్-టాక్స్ సమస్య పరిష్కారమూ ఆ స్వామి ద్వారానే జరుగుతున్నది:

అమెరికాకు వెళ్ళిన అన్నయ్య డాక్టరుగా చాల సంపాయిస్తున్నానని వ్రాశాడు. ఇప్పుడు ఫాక్టరీద్వారా తమకు వస్తున్నదీ అంతకంటె తక్కువలేదు:ఇక్కడ గవర్నమెంటు చేస్తున్న టాక్సుల దోపిడీవల్ల డబ్బుని రహస్యంగా జాగ్రత్తపెట్టుకోవాల్సి వస్తున్నది. అంత తప్పితే అన్నయ్యకంటె తానేమీ తక్కువ స్థితిలో లేదు అనుకున్నది సువర్చల. అంతా స్వామి దయ:

గడియారం 1½ గంట కొట్టిందో లేదో కారు వచ్చిన శబ్దమైంది. సూర్యారావు వచ్చేశాడు.

"పని చిటికెలో అయిపోయింది డార్లింగ్. అయిదువేలు కావాలన్నాడు. అంటే టెన్ పర్సెంట్. దానితో మనం ముందు యిచ్చిన స్టేట్‌మెంట్ మనకు తిరిగి వచ్చింది, దాని స్థానంలో రివైజ్‌డు స్టేట్‌మెంట్ ఫైల్లో ఉంచడమూ జరిగింది. అరేంజ్ చేసినందుకు ఆడిటరుకు వెయ్యి యిచ్చాను. అది అదనం."

సువర్చలకి వివరాలన్నీ అర్థంకావు.

"ఎందుకు జరిగిందా పొరపాటు:"

"కారు నా డబ్బుతో కొన్నట్లు చూపించడం పొరపాటైందట. ఆడిటరు ఆ చిక్కువిప్పాడు. కారుకూడా నీ డబ్బుతో కొన్నట్లు చూపించాల్సి వచ్చింది...."

"ఎవరిదైతే ఏమీ:"

"గవర్నమెంట్ దృష్టిలో ఫలితాలు వేరుగా వుంటాయి."

"మరి పూజ గదిలోది....వాడుకోవచ్చా:

"అది కొన్నింటికి .... ఏమైనా యీసారి యిల్లు కట్టించడం, బంగారం కొనడం, ఏదో ఆలోచించాలి. ఇవి గట్టిగా మాట్లాడుకోవడం కూడా ప్రమాదం. గోడలకు చెవులు వుంటాయి" అన్నాడు కంఠం తగ్గించి.

"ఫోంచేశారా:"

"ఆఁ.... నువ్వేం తీసుకున్నావు?"

"ఓవల్టిన్.... నాకింకేమీ అక్కరలేదు. నిద్రపోతే బావుంటుంది."

"సరే పడుకో"

* * *

సూర్యారావుకి పినతల్లి యశోదమ్మ ఉత్తరం వ్రాసింది. ఆమె మారుమూల పల్లెటూళ్ళో ఉన్నది. భర్త పోయి పదేళ్ళయింది. ఆయన బ్రతికుండగా చేసిన నిర్వాకమూ లేదు. మంచి ఆస్తిని పాడు చేశాడు. తిరుగుళ్లతో పొలం చాలవరకు అమ్మేశాడు. ఆయనకు నాటకాల మీద, సినిమాల మీద వ్యామోహం. మిగిలిన కొస్త పొలంతో, మరదుల సాయంతో యశోదమ్మ తంటాలు పడుతూ వచ్చింది. కొడుకు రవణ — వెంకట రమణ ప్రసాద్ — బి. కాం. పూర్తి చేశాడు. ఉద్యోగం కావాలి. సూర్యారావు హైదరాబాద్‌లో ఫాక్టరీ పెట్టాడనీ మంచి ప్రయోజకుడై ఉన్నత స్థితిలో వున్నాడనీ విని, కష్టపడి అడ్రసు సంపాయించి ఈ ఉత్తరం వ్రాసింది.



సూర్యారావు ఉత్తరాన్ని భార్యకు చూపించాడు.

సువర్చలకు యశోదమ్మ గుర్తు వున్నది. తన పెళ్ళిలోనూ, తరవాత రెండు మూడుసార్లు బంధువుల పెళ్లిళ్లలోనూ చూచింది. ఆమె వెంటవున్న నల్లటి పిల్లవాడు గుర్తున్నాడు. వాడే యిప్పుడు బి.కాం. పాసైన రవణ అన్నమాట.

"మీ అభిప్రాయమేమిటి? రమ్మని ఉద్యోగమిస్తారా?" అన్న దామె.

"మనకు నమ్మకమైనవాడు, మన కుర్రవాడు అవసరమే. ఇక్కడ ఎవర్నీ నమ్మడానికి వీల్లేదు. ఇవ్వాళ వుంటారు. రేపుపోతారు. రహస్యాలు పసిగట్టుతారు. బ్లాక్ మెయిల్ చేస్తారు. ఒకటి రెండు కేసులలాంటివి మనకు అనుభవమే కదా! అందువల్ల వాణ్ణి రమ్మంటే బావుంటుందనే అనుకుంటున్నాను."

"అలాగే రమ్మనండి. కాని వాడికి మనింట్లో తిండి పెట్టడం కుదరదు. ఫాక్టరీ దగ్గరే గదీ, తిండీ ఏర్పాటు చేసుకొమ్మనండి."

"బావుంది! ఏం చుట్టంగా వస్తున్నాడు ఏమిటీ, మనింట్లో పెట్టుకోడానికీ, ఉపచారాలు చెయ్యడానికీ! ఫాక్టరీలో ఎంప్లాయీగానే చూద్దాం. మొహమోటాలు పనికిరావు బిజినెస్ వాళ్లకి" అన్నాడు సూర్యారావు.

సూర్యారావు రమ్మని వ్రాయగా, ఒకనాడు పొద్దున రైలుదిగి, యిల్లు వెదుక్కుంటూ వచ్చి ప్రత్యక్షమయ్యాడు రవణ. నల్లగా, గుండ్రాయి పోతపోసిన విగ్రహమల్లే కుదమట్టంగా వున్నాడు. మాటకు ముందర నవ్వూ, నల్లని రంగుకి తోడు తెల్లటి పళ్ల మెరుపూ, ... ణంగా వున్న రవణను చూస్తే సువర్చలకెందుకో కొంత జాలీ, కొంత భయమూ, అంతలోనే ఈసడింపుతో కూడిన నిర్లక్ష్యమూ కలిగాయి.

ఆ రోజు వాళ్లింట్లోనే భోంచేశాడు రవణ. అతని తిండిచూచి విస్తుపోయింది సువర్చల. తనకోసం, పని కుర్రవాడికోసం, మళ్లీ బియ్యం స్టవ్‌మీద పడెయ్యాల్సి వచ్చింది.

"మీ తమ్ముడిలాంటి వాళ్ళు పదిమంది

ఖాతా వుంటే హోటలుగాడు ఎలాగైనా పెంచుతాడు, దివాలా అయినా తీస్తాడు' అన్నదామె భర్తతో.

"ఒక్కరోజుకే! పల్లెటూ అలవాటు. కాలేజీలో చదువుకున్నా నాజూకులు పోవడం లేదు. అదీ మంచిదే మనకు పనికొస్తాడు"

"ఆ రంగుకి తోడు ఎర్రటి నామం పెట్టుకోవడం చూసారా?" అంటూ నవ్వుతోంది సువర్చల.

"ఇంకా నయం అటూ యిటూ తెల్ల నామాలు పెట్టుకోవడం లేదు! సిటీలో నాలుగు రోజులు తిరిగితే అన్నీ సరిపోతాయి" అన్నాడు సూర్యారావు.

నాలుగు రోజులుకాదు, నాలుగు నెలలు పోయినా రవణ వేష భాషల్లో మార్పేమీ రాలేదు. ఫాక్టరీలో అన్ని రకాల పనులూ చేయడం నేర్చుకున్నాడు. బయట ఖాతాదారుల దగ్గరకూ, బాంక్‌లో పనికీ, సూర్యారావు అతణ్నే పంపుతున్నాడు. రవణకు నెలకు రెండువందల యాభై ఖర్చులకి పైను ఇవ్వడం తప్ప జీతం నిర్ణయించలేదు. నాలుగు నెలలు గడిచాక రవణ తల్లి సూర్యారావుకి ఉత్తరం వ్రాసింది. రవణ సంపాదనలో డబ్బేమైనా పంపమని. అప్పుడు రవణకి జీతం ఏర్పాటు చేసే సంగతి ఆలోచించాడు సూర్యారావు.

"నాలుగువందలిస్తే సరిపోతుందనుకుంటాను" అన్నాడు భార్యతో.

"తమ్ముడని ఆప్యాయత కురిపిస్తున్నారేమిటి? ఈ రోజుల్లో ఆ మాత్రం వుద్యోగం యివ్వడమే ఎక్కువ కాదేమిటి? నన్నడిగితే మూడువందలు యివ్వవచ్చు. పోనీ ఏడాది గడిచాక కొంత పెంచవచ్చు. అంతా ఇప్పుడే యిస్తే ఏడాదీ రెండేళ్ళు పోయాక పెంచమని ఎలాగూ అడుగుతారు, అప్పుడేం చేస్తారు?" అన్నదామె. సూర్యారావు ఆమె సలహా బాగుందన్నాడు. మూడువందలు జీతం అని రవణతో చెప్పి, నాలుగు నెలల మిగులు వందరూపాయలు తల్లికి మనియార్డరు పంపమన్నాడు.

అతనంగా బట్టలు కుట్టించుకోవాలనుకున్న రవణ దిక్కునపడ్డాడు. ఒక వందాయాభై అడ్వాన్సుగా యివ్వమన్నాడు. సూర్యారావు యిచ్చాడు.

టెరీను చొక్కా, పాంటూ, ధరించి వచ్చిన రవణను చూచి సువర్చల అసహనంగా అన్నది—"అంత దుబారా చెయ్యకుండా, మామూలు బట్టలు కొనుక్కోరాదా అబ్బాయ్."

"ఇవి తొందరగా మాసిపోవు, ఉతుక్కోవడమూ సులభం వదినెగారూ" అన్నాడు రవణ నవ్వుతూ.

"చూడబ్బాయ్, నువ్వు పల్లెటూళ్ళలోలాగ వరుసపెట్టి పిలవడం నాకు బాగుండదు. మామూలుగా 'అమ్మగారూ' అనడమే బాగుంటుంది. మీ అన్నయ్యనైనా, ఫ్యాక్టరీలోనూ, పైవాళ్ళ ముందరా 'అన్నయ్యా' అనడంకంటే 'సార్' అనడమే బాగుంటుంది ఉద్యోగరీత్యా. ఇది సిటీ పద్ధతి. జ్ఞాపకం పెట్టుకో" అంటూ సువర్చల రవణకు అతని స్థానం నిష్కర్షగా నిర్దేశించింది.

రవణ ముఖంలో కాస్సేపు నవ్వు మాయమైంది. కాని అంతలోనే సర్దుకున్నాడు.

సూర్యారావు అందుకున్నాడు అంతలోనే "చూడు రవణా, పనికుర్రాడు చాల దగా చేస్తున్నాడు బజారుకి పంపినప్పుడల్లా. నువ్వెలాగూ పదింటికి వస్తావు నా దగ్గరకు ఫాక్టరీకి


దీపావళి శుభాకాంక్షలతో

ఎ. ఎల్. సర్వేశ్వరరావు

ఏజంటు :

సదరన్ రోడ్‌వేస్ లిమిటెడ్

విజయవాడ-1

ఫోన్ : 61849

పనిమీద. కొంత పెందలాడే ఎనిమిదింటికి వచ్చావంటే కూరలు తెచ్చిపెట్టవచ్చు. తర్వాత నీ పనిమీద వెళ్ళవచ్చు. మనింటి పని మనం చేసుకోవడంలో తప్పేమీలేదు' అన్నాడు.

రవణ ఈ మార్పులకీ చేష్టలకీ అర్థ్యం తరం చెప్పలేదు.


ఏడాది చివర, ఇన్‌కమ్‌టాక్స్ వాళ్ళకు లెక్కలు దాఖలుపరిచే సమయానికి అకౌంట్ పుస్తకాలు కొత్తగా తిరగ వ్రాయవలసి వచ్చింది టాక్స్ తగ్గించుకోవడానికి. రవణని ఒక అనుభవజ్ఞుడైన అకౌంటెంటు దగ్గరకు పంపాడు సూర్యారావు. ఆ అకౌంటెంటుకి వెయ్యిరూపాయల ఫీజు ముట్టజెబితేకాని పని తెమలదు. సూర్యారావు చెప్పాడు రవణతో- "నువ్వీ పద్ధతి కిటుకులు క్షుణ్ణంగా తెలుసుకోవాలి. తెలీకపోతే ఆ అకౌంటెంట్‌ని గుచ్చి గుచ్చి అడిగి నేర్చుకో. నేను వచ్చే ఏడాదికి, వాడికి దండగ ఫీజు యివ్వదల్చుకోవడంలేదు. నువ్వే ఆ పని చేయవలసి వుంటుంది."

రవణ ఏమనుకున్నాడో గాని బదులు చెప్పలేదు.

ఇన్‌కమ్‌టాక్స్ లెక్కలు దాఖలు చెయ్యగానే తిరుపతి యాత్ర వెళ్లాలని నిశ్చయించుకున్నారు దంపతులు. పోయిన సంవత్సరం వేంకటేశ్వరస్వామికి కళ్యాణోత్సవం చేయిస్తామని మొక్కుకోవడం, ఇన్‌కమ్‌టాక్స్ ఆపద తీరడం జ్ఞాపకం చేసుకున్నారు. మొక్కు ఆరునెలల్లో అని గడువు పెట్టుకున్నా, ఏడాది కావడంలో కొత్తదనం ఏమీ లేదు. కొంత వడ్డీ క్రిందా, అపరాధం క్రిందా హుండీలో వేస్తే స్వామి అంగీకరిస్తాడనేది లోక విదితమే. సువర్చలా సూర్యారావులు రవణతో యిల్లూ, ఫ్యాక్టరీ విషయాలు కనిపెట్టి వుండమనీ, వారం రోజుల్లో తిరిగివస్తామనీ చెప్పి యాత్ర వెళ్లారు.

తిరుమలలో కళ్యాణోత్సవం చేయించారు. సువర్చల భర్తచేత తలనీలాలు ఇప్పించింది. హుండీలో చెరో వంద సమర్పించుకున్నారు. ఒడిదుడుకులేవీ లేకుండా యిల్లు చేరుకునేప్పటికి యింటికి కాపలాగా ఉండమన్న పనికుర్రాడుగాని, రవణగాని కనిపించలేదు. సూర్యారావు ఫ్యాక్టరీకి ఫోన్ చేశాడు. వీళ్లు తిరుపతివెళ్ళిన మరుసటిరోజే పనికుర్రాడు వాళ్ల ఊరు వెళ్ళిపోయాడట. రవణకి మూడు రోజుల్నించీ తీవ్రమైన జ్వరం మూసిన

టపాకాయ పేలనందువల్ల ....



....ప్రమాదం ప్రక్క పేజీలో

కన్ను తెరవకుండా ఫ్యాక్టరీ దగ్గర తన గదిలో పడివున్నాడట. ఫ్యాక్టరీ చౌకీదారు అప్పుడప్పుడు వెళ్ళి కనుక్కుంటున్నాడట.

సూర్యారావుకి చీకాకు కలిగింది. సంగతి సువర్చలతో చెబుదామని పెరటిదాకా వెళితే, సువర్చల ఎండిపోయిన మొక్కల్నీ, పెకలింపబడిన ప్రొద్దుతిరుగుడు పూలచెట్లనీ, కూలిన మల్లెపందిర్నీ చూచి కళవళ పడుతోంది....

సాయంత్రం రెండుగంటలసేపు పూజలో కూర్చుని వచ్చాక సువర్చల అన్నది భర్తతో- "ఆ యశోదమ్మని టెలిగ్రామిచ్చి పిలిపించండి. రవణ సంగతి చూసుకుంటుంది."

వెంటనే టెలిగ్రామ్ పంపించాడు సూర్యారావు.

మూడోరోజుకి యశోదమ్మ వచ్చింది. రవణని ఆస్పత్రిలో చేర్చారు. టైఫాయిడ్ అని నిర్ధారణ జరిగింది. ట్రీట్‌మెంట్ ప్రారంభించారు.


యశోదమ్మ సూర్యారావింట్లో వంట చేస్తోంది రెండుపూటలూ. ఆస్పత్రికి వెళ్ళి రాత్రి అక్కడే కొడుకుదగ్గర ఉంటోంది. రవణకు జ్వరం తగ్గింది. రెండు రోజుల్లో డిశ్చార్జి చేస్తామన్నారు.

యశోదమ్మ సువర్చలతో రవణనుగూర్చి ప్రస్తావించింది. రవణకొక పెళ్ళిసంబంధం వచ్చిందట. ఇరవై వేలు యిస్తారు. అయితే ఆ డబ్బు సూర్యారావు ఫ్యాక్టరీలో పెట్టి, రవణకు చిన్న వాటా యిచ్చే పక్షంలోనే ఆ సంబంధం కుదురుతుంది. రవణచేస్తున్నఉద్యోగాన్నిబట్టే ఈ మంచి సంబంధం వచ్చింది. పిల్లతరఫువాళ్ల హైదరాబాదు వచ్చి సూర్యారావుతో అన్ని విషయాలూ మాట్లాడతామని అన్నారట. "ఏమో తల్లీ! వీణ్ణి మీ వాణ్ణిగా యిక్కడే అప్పచెబితే నాకూ మనస్సుకి నిశ్చింతగా వుంటుంది!....వాడికి పెళ్లి కుదిర్చి, అన్నీ మీరే చూసుకోవాలి....ఇప్పుడు నాలుగురోజులు నా వెంట తీసుకువెళ్ళి కాస్త బలం రాగానే మళ్లీ పంపుతాను....ఏడాదినుంచీ యిక్కడే ఉన్నాడు కదా....పల్లెలో అయితే వేళకింత పెట్టి పోషణ చెయ్యడానికి కుదురుతుంది" అంటూ యశోదమ్మ తన అభిమతాన్ని వెలిబుచ్చింది.

"ఆయనతో మాట్లాడుతాను" అన్నది సువర్చల. తన అభిప్రాయం వెంటనే చెప్పలేదు.

రవణ ఆస్పత్రినుంచీ డిశ్చార్జి కాగానే యశోదమ్మతో అతణ్ణి గ్రామం పంపించారు. అప్పటికి భార్యాభర్తలు ఒక నిర్ణయానికి రాలేకపోయారు. యశోదమ్మ చెప్పిన సంబంధం తాలూకు వాళ్ళు వస్తే గిస్తే చూద్దాం అనే ధోరణిలో, రవణకు వాటాయిచ్చే విషయం వాయిదా వేశారు. రవణని పదిరోజుల్లో తిరిగిరమ్మని చెప్పారు.

రవణ వెళ్ళిన వారం రోజులకి యశోదమ్మ చెప్పినట్లుగానే ఇద్దరు వ్యక్తులు పెళ్లి సంబంధం మాట్లాడేందుకు వచ్చారు. వాళ్ళతో మాట్లాడాక సూర్యారావుకి అర్థ




మైంది: రవణ హైదరాబాద్‌లో తనదగ్గర ఉండటాన్ని చిలవలూ పలవలూ కలిపి ఎంతో పెద్ద విషయంగా బంధువులు ఊహించుకొంటున్నారు. రవణ కిదివరకే సగం వాటా యిచ్చినట్లుకూడా ప్రచారమై పోయింది. అంతా విన్న తర్వాత సూర్యారావు లోపలికి వెళ్ళి సువర్చలను సంప్రదించాడు.

సువర్చలకు వళ్లు మండిపోయింది. "అయ్యో, పాపం, అంటే నిండు ఏడేళ్ళు తలకు చుట్టుకున్నట్లు ఏమిటండీ యిదంతా! వాడో కూలి వెధవ తప్ప మరేమీ కాదని కుండ పగలేసి వెంటనే చెప్పండీ! వాటా ఏమిటీ వాటా? భలే విచిత్రంగా వుందీ వరస; మీ తమ్ముళ్లకీ చెల్లెళ్లకీ వాటా యిమ్మని మీ నాన్నగారు శతపోరినా లేదు పొమ్మన్నామే, మళ్లీ యీ తద్దినం తెచ్చి పెట్టుకోడానికా? రవణ కాకపోతే అలాంటి కుర్రాళ్ళు కోకొల్లలు దొరుకుతారు.... సరసం చాలుగాని వెళ్లి పొమ్మనండి" అన్నదామె.

"వెయ్యి అబద్ధాలాడి ఓ పెళ్లి చెయ్యమన్నారుగదా, పోనీ యీ పెళ్లికనిరేలా చేసి, పెళ్లయినతర్వాత వాటాగీటా ఏమీ లేదని చల్లగా చెబితే ఎలా వుంటుందంటావ్?" అన్నాడు సూర్యారావు.

"అంత్య నిష్ఠూరము చాలామందిదగ్గర పడవలసి వస్తుంది. వాళ్లూ వీళ్లూ ఒకటై తిట్టిపోస్తారు. మనం చేసిన మేలెవళ్లూ గుర్తించరు. దానికంటె ఆది నిష్ఠూరమే మేలు.... అయినా ఎందుకొచ్చిన బెడద మనకు?" అన్నది సువర్చల.

సూర్యారావు పరిస్థితిని సుస్పష్టం చేయడంతో పెళ్ళివాళ్లు నిరాశపడి తిరిగి వెళ్లిపోయారు. వాళ్లు వెళ్లిన రెండు రోజులకి రవణనుంచీ ఉత్తరం వచ్చింది. తనకు ఆరోగ్యం మెరుగైందనీ, శరీరంలో మళ్లీ బలం వచ్చిందనీ, ఒక వారం రోజుల్లో హైదరాబాద్ తిరిగివస్తాననీ వ్రాశాడు. పెళ్లి సంబంధం చెడిపోయిన విషయం రవణకుగానీ తల్లికిగానీ తెలిసినట్లు లేదు.

సరే వస్తే రానిమ్మని అనుకున్నాడు సూర్యారావు. ఉత్తరం చదివి సువర్చల సంతోషించింది: "ఆఁ, రాక ఎక్కడికి పోతాడు! గతిలేనమ్మకు గంజే పానకమని, ఏం, నెలకు మూడు వందలు చేదయ్యాయా! ఈసారెప్పుడైనా ఆ యశోదమ్మ వాటా గీటా మాట మాట్లాడిందంటే యింత గడ్డి పెడతాను, ఎవరి తాహతు ఏమిటో చూపిస్తాను" అన్నది....

ఆ రాత్రి తెల్లవారుజామున సువర్చల నిద్రలో కలవరిస్తూ, గింజుకుంటూ, కాళ్లూ చేతులూ పడకకేసి కొడుతూ ఉండటం చూచి సూర్యారావు లేచి లైటు స్విచ్చి వేసి, "సువర్చలా, సువర్చలా డార్లింగ్" అంటూ ఆమెను కదిపాడు. అప్పటికిగాని ఆమె కళ్లు తెరవలేదు. కళ్లు తెరవగానే భర్తను గట్టిగా కౌగలించుకుని భయంతో రొప్పుతూ, నిలువెల్లా వణికిపోతూ అల్లుకుని ఉండిపోయింది సువర్చల.

నెమ్మదిగా 'ఏమిట'ని అడిగాడు సూర్యారావు. ఈమధ్య ఆమె నిష్కారణంగా కోపం తెచ్చుకోవడం, చిన్న విషయానికే పెద్దగా నవ్వడం గమనిస్తున్నాడు సూర్యారావు. న్యూరాలజిస్ట్ దగ్గరకు తీసుకువెడదామా అనుకున్నాడు. కాని తిరుపతికి వెళ్లి వచ్చిన ప్రయాణపు బడలికా, రాగానే ఆమె చేసిన ఒకటిరెండు ఉపవాసాలూ, తర్వాత రవణ తల్లి తీసుకువచ్చిన వాటా ప్రసక్తీ యివన్నీ కారణాలుగా భావించి ఊరుకున్నాడు. ఇప్పుడేదో 'ఫిట్' లాంటిది వచ్చిందనుకున్నాడు.

చాలసేపటికి సువర్చల తడుముకుంటూ చెప్పింది: "వాడు, వాడు, ఆ రమణగాడు. వాడెంతకైనా తెగిస్తాడు .... వాడండీ. సాక్షాత్తూ వచ్చి గుండెలమీద కూర్చున్నాడండీ! నన్ను నొక్కేశాడు.... వాడేనండీ.... పెళ్లి చెడగొట్టామని.... పగతో.... కసితో.... వాణ్ని రావద్దని రాయండి.... వద్దండీ, వద్దు.. రాసెయ్యండి" అంటోంది.

"ఏం జరిగింది? పీడకలా? కలలో రమణ వచ్చాడా? వచ్చి ఏంచేశాడు?"

"ఏంచెయ్యాలండీ!" అంటూ సువర్చల దీనంగా ఏడ్చేసింది అతని గుండెల్లో తల దాచుకుని....

చాలసేపు అలానే ఉండిపోయింది. సూర్యారావుకూడాఆమెనుమళ్లీప్రశ్నించలేదు. తెల్లవారుతూండగా సువర్చల లేచి స్నానాల గదిలోకి వెళ్లి గీజర్ 'ఆన్' చేసి వచ్చింది. జుత్తు విప్పుకుంది తల స్నానం చేస్తానని.


స్నానం చేస్తూండగా సువర్చలకు కలలో అనుభవం యథాతథంగా గుర్తువచ్చింది క్రమంగా. గుర్తురాగానే వెన్నెముక జలదరించింది.... 'రేప్' అంటే ఇలా ఉంటుంది

సీమ టపాకాయను తప్పించుకొని, పెద్ద బొటుమీద కాలేసినట్టు!



కాబోలు అనుకున్నది....మధ్యాహ్నం వేళ మంచంమీద పడుకుని విశ్రాంతి తీసుకుంటుండగా, రమణ నామాలు పెట్టుకుని, సంచీ చేతపుచ్చుకుని వచ్చినట్లూ, "ఏమిటోయ్ ఆ దాసరి వేషం, పగటివేషగానిమల్లే" అని తను హాస్యంచేసినట్లూ, చెయ్యగానే రమణ తనమీద పడి తననాక్రమించుకుని కూర్చుని రెండు చేతుల్నీ తన చేతుల్తో అదిమి పట్టి ముఖం ముఖంలో పెట్టినట్లూ, అంతా క్షణాల మీద జరిగినట్లూ, కలవచ్చింది. నిస్సహాయ స్థితిలో ఊపిరాడక గింజుకుంటూ ఉండగా, అప్పుడు భర్త కదిపి లేపాడు....వచ్చింది కలే అయినా సువర్చలకి తన నిజంగానే శీలం పోగొట్టుకొన్నట్టూ, సర్వస్వమూ హరించిపోయినట్టూ,ఏదోశూన్యంగా దిగులుగా ఉంది. తలచుకుంటే ఏడుపు వస్తోంది....

కాఫీ త్రాగుతూ సూర్యారావు రాత్రివచ్చిన పీడకలను గూర్చి మళ్లీ అడిగాడు. సువర్చల నిజం చెప్పలేకపోయింది. "మీదకూర్చుని, నా పీక నొక్కి చంపెయ్యాలని ప్రయత్నం.. మనల్ని దోచుకోవాలని....మంగిలా అలా ఉంటాడుకానీ, నాకు అప్పుడప్పుడు వాడిమీద ఏదో అనుమానం వస్తూనే ఉండేది. మీరు లేనప్పుడు, వాడు ఒంటరిగా ఏదో పనిమీద



వచ్చినప్పుడు, నాకు కొంత భయమూ వేసేది. కాని నేను పట్టించుకోలేదు. ఏమైనా, ఈ పీడకల ఎందుకొచ్చిందో గాని, ఇక వాణ్ణి రావద్దని రాసెయ్యండీ" అన్నదామె.

"రాస్తానుగాని, నువ్వు న్యూరాలజిస్ట్ డాక్టరుని చూస్తే బావుంటుంది. ఏవైనా టానిక్కులు వ్రాసి యిస్తాడు. బలహీనంగా వున్నావు. కొన్నాళ్లు ఉపవాసాలూ, పూజలూ మానేస్తే నీ ఆరోగ్యం కుదుటపడుతుంది"

"నాకు అనారోగ్యమేమీలేదండీ! కాస్త అలసట, అంతే!" అన్నది సువర్చల.

ఇక పూజకు ప్రయత్నం చెయ్యలేకపోయిందామె.

ఇది జరిగిన రెండు వారాలకి, హఠాత్తుగా ఇన్‌కమ్‌టాక్స్‌వాళ్లు సూర్యారావు యింటిని జప్తు చేశారు. జప్తు చెయ్యడంలో సూటిగా సువర్చల పూజాగృహాన్ని ప్రవేశించి, అందులో వేంకటేశ్వరుని వెనకాల అలమరలో దాచివుంచిన యాభై వేలకరెన్సీనీ, బంగారం బిస్కట్లనీ తీసుకుపోయారు.

సువర్చల 'ఫిట్' వచ్చి పడిపోయింది. ఆమెను ఆస్పత్రిలో చేర్చాడు సూర్యారావు.

ఫాక్టరీ మూతపడింది. దాన్ని అమ్మివేసి స్వగ్రామం తండ్రి దగ్గరకు చేరుకున్నాడు సూర్యారావు. సువర్చల మెంటల్ హాస్పిటల్లోనే ఉంటున్నది.


అన్ని రకముల బ్లాకులకు



శ్రీ లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్

మ్యూజియం రోడ్డు, గవర్నరు పేట, విజయవాడ-2

ఫోన్ : 77869